# భారత సుప్రీం కోర్టు
## సివిలు అప్పీలు అధికారపరిధి

## సివిల్ అప్పీల్ నెంబర్లు 511-517/2024

గుడిపాటి ఉష్రశ్రీ మరియు ఇతరులు తదితరులు .... అప్పీలుదారు(లు)

వర్సెస్

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్,
TSSPDCL మరియు మరొకరు మొదలైనవారు .... ప్రతివాది(లు)

## ఉత్తర్వు

1. హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశానికి వ్యతిరేకంగా ప్రతివాది-కంపెనీ దాఖలు చేసిన రిట్ అప్పీళ్ల నెంబర్లు 180,182,184-188/2019 లో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ తీసుకున్న నిర్ణయం నుండి ఈ అప్పీళ్లు దాఖలా చేయబడ్డాయి.

2. అవసరమైన వాస్తవాలు ఏమిటంటే, అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) మరియు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులకు ఖాళీలను భర్తీ చేయడానికి ప్రతివాది-కంపెనీ 11.01.2018 తేదీన అధిసూచన(లు) జారీ చేసింది. ఆ అధిసూచన 100 మార్కులకు రాత పరీక్షను నిర్దేశించింది, అందులో 80 మార్కులు ప్రధాన సబ్జెక్టుకు మరియు 20 మార్కులు సాధారణ అవగాహన కొరకు ఉన్నాయి.

3. పరీక్ష తర్వాత, సాధారణ యోగ్యత జాబితాలను 26.04.2018 తేదీన తెలియజేశారు. రాత పరీక్షలో చాలా మంది అభ్యర్థులు ఒకే రకమైన మార్కులు సాధించినట్లు సాధారణ జాబితాలు సూచించాయి. ఆ క్లిష్ట పరిస్తితిని (టై) విచ్ఛిన్నం చేయడానికి, ప్రతివాది-కంపెనీ ప్రధాన సబ్జెక్టులో సాధించిన మార్కుల ఆధారంగా యోగ్యత జాబితాలను సిద్ధం చేసి, ప్రధాన సబ్జెక్టులో ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులకు అధిక ర్యాంకును ఇచ్చింది.

4. ప్రతివాది సంస్థ నిర్ణయంతో సంతృప్తి చెందని కొందరు అభ్యర్థులు రాజ్యాంగంలోని 226 సెక్షన్ కింద రిట్ పిటిషన్లు దాఖలు చేసి హైకోర్టును ఆశ్రయించారు.

5. గౌరవ సింగిల్ జడ్జి రిట్ పిటిషన్లను అనుమతించారు మరియు రాత పరీక్షలో ఒకటి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు ఒకే మొత్తం మార్కులు సాధించిన పాత అభ్యర్థులకు ప్రాధాన్యత ఇచ్చిన తరువాత సాధారణ మెరిట్ జాబితాలను సవరించి, ఆ ప్రాతిపదికన వ్యక్తులను నియమించాలని ప్రతివాది-కంపెనీని ఆదేశించారు.

6. దీనితో అసంతృప్తికి గురైన, ప్రతివాది కంపెనీతో పాటు ప్రతివాది కంపెనీ నియమించిన ప్రమాణాల ఆధారంగా నియమించబడిన అభ్యర్థులు డివిజన్ బెంచ్ ముందు రిట్ అప్పీళ్లు దాఖలు చేశారు. ఇక్కడ ఆక్షేపిత ఉత్తర్వుల ద్వారా అప్పీళ్లు కొట్టివేయబడ్డాయి. ప్రస్తుత సివిల్ అప్పీళ్లు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలా చేయబడ్డాయి.

7. ఈ కోర్టు[1] నిర్దేశించిన సిద్ధాంతాల దృష్ట్యా, ఎంపిక ప్రక్రియలో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ మరియు హైకోర్టు సింగిల్ జడ్జి తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావని మేము అభిప్రాయపడుతున్నాము. అందువల్ల, మేము అప్పీల్ను అనుమతిస్తూ, 27.02.2020 తేదీగల రిట్ అప్పీలు నెంబర్లు 180,182,184-188/2019 లో హైకోర్టు ఇచ్చిన తీర్పును త్రోసిపుచ్చడమైనది.

8. ప్రతివాది కంపెనీ అదనపు అఫిడవిట్లు మరియు ఉపాధి స్థితి యొక్క వివరణలను దాఖలు చేస్తూ, ఈ రోజు వరకు ఉన్న వాస్తవాలను మా దృష్టికి తీసుకువచ్చింది. మధ్యంతర ఉత్తర్వు లేనందున రిట్ పిటిషన్లను దాఖలు చేసినప్పటికీ అధిసూచనకు అనుగుణంగా 26.05.2018 తేదీన ప్రతివాది-కంపెనీ చేసిన అసలు నియామకాలు కొనసాగాయి. సింగిల్ జడ్జి మరియు డివిజన్ బెంచ్ రిట్ పిటిషన్లు మరియు రిట్ అప్పీళ్లను విచారించి, పరిష్కరించిన తరువాత కూడా వారి ఉద్యోగంకొనసాగించబడింది. అనుమతి ఉత్తరువు సమయంలో, ఈ కోర్టు 30.04.2020 తేదీగల ఉత్తర్వు ద్వారా ఆక్షేపిత ఉత్తర్వును నిలిపివేసింది. ఈ చర్యల ఫలితం ఏమిటంటే, 26.05.2018 లో నియమించబడిన అప్పీలుదారులు ఈ రోజు వరకు తమ తమ పదవుల్లో కొనసాగారు.

9. ఈ పరిస్థితులలో, సివిల్ అప్పీళ్లను అనుమతించిన తరువాత, ప్రతివాది-కంపెనీచే మొదట నియమించబడిన అప్పీలుదారులందరూ ఎటువంటి ఆటంకం లేకుండా సేవలో కొనసాగాలని మేము ఆదేశిస్తున్నాము.

10. విఫలమైన రిట్ పిటిషనర్ల విషయానికొస్తే, వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| క్రమ సంఖ్య | ప్రతివాది పేరు | ధారకాస్తు చేసుకున్న పోస్టు |
|---|---|---|

| | | |
|---|---|---|
| 1 | నీలా నీరజ్ | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 2 | జశ్వంత్ అడప | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ |
| 3 | J.శివ కుమార్ | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ |
| 4 | G.శేఖర్ | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ |
| 5 | దురిశెట్టి మారుతి | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 6 | సామల శివాజీ | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 7 | దుంపల పూర్ణచందర్ రావు | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 8 | రౌతు అనిల్ కుమార్ | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 9 | ఆనందం బొల్లం | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ |
| 10 | G.ఉపేందర్ | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ |
| 11 | చోవాన్ విందు | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |
| 12 | భట్టు స్వాతి | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) |

11. ఈ రిట్ పిటిషనర్లలో, ప్రతివాది-కంపెనీ సమర్పించినదాని ప్రకారం, క్రమ సంఖ్యలు 8,11 మరియు 12 (Mr/Ms. రౌతు అనిల్ కుమార్, చోవన్ విందు మరియు భట్టు స్వాతి) లో ఉన్నవారిని వారు అర్హత లేని కారణంగా నియమింపబడలేరు మరియు హైకోర్టు ఆదేశాల ప్రకారం కూడా పరిశీలన జోనుకు వెలుపల ఉన్నారు. మిగిలిన రిట్ పిటిషనర్లలో, క్రమ సంఖ్య 4 వద్ద మిస్టర్ G. శేకర్ ఇప్పటికే నియమించబడ్డారు మరియు పనిచేస్తున్నారు. అందువల్ల, కేవలం ఎనిమిది మంది వ్యక్తుల నియామకాలు మాత్రమే సమస్యాత్మకంగా ఉన్నాయి.

12. ప్రతివాది-కంపెనీ తరపున దాఖలు చేసిన అదనపు అఫిడవిట్ ఆధారంగా సీనియర్ న్యాయవాది శ్రీ V. గిరి ఈ ఎనిమిది మందిని చేర్చుకోవచ్చని, కోర్టు సముచితంగా భావిస్తే నియామకాల ఉత్తర్వులు ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

13. ఈ కేసులోని వాస్తవాలు, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నేటి నుంచి ఆరు వారాల్లోగా ఈ ఎనిమిది మందికి నియామకాలు చేపట్టాలని ఆదేశిస్తున్నాం.

అలాంటి నియామక ఉత్తర్వులు జారీ అయిన తేదీ నుంచి వీరి నియామకం ప్రారంభమవుతుంది.

14. ఈ సివిల్ అప్పీళ్లు పైన పేర్కొన్న ఆదేశాల ప్రకారం పరిష్కరించబడినాయి.

15. పెండింగులో ఉన్న దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి పరిష్కరించబడినవి.

16. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

...... న్యాయమూర్తి, [పమిడిగంతం శ్రీ నరసింహం]

......... న్యాయమూర్తి, [అరవింద్ కుమార్]

న్యూఢిల్లీ;

ఫిబ్రవరి 22, 2024.